RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 132 పేజీలు - 07 వెల - 02/- శనివారం 05 ఏప్రిల్ 2025



## సమగ్ర విధాన పత్రం
# రూపొందించాలి

- విద్యా కమిషన్‌ను ఆదేశించిన సీఎం ఎ.రేవంత్ రెడ్డి

**అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 04:** రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడ బోదని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా, ఆచరణ యోగ్యంగా విధాన పత్రం ఉండాలని చెప్పారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు, తీసుకు రావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి ఐసీసీసీలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని, ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సూచించారు. విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా వివరాలు 2లో

## వక్ఫ్ బిల్లు ఆమోదంపై
# ప్రధాని హర్షం

- చారిత్రాత్మక మలుపు అని పేర్కొన్న మోడీ



**అక్షర వేదం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 04:** వక్ఫ్ సవరణ బిల్లు-2025 ఎట్టకేలకు పార్లమెంటు ఆమోదం పొందడంతో ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రక ఆవశ్యకత ఉన్న బిల్లు అని తెలిపారు. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు-అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాల నడుమ ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించాయి. వివరాలు 2లో

## కంచ గచ్చిబౌలి భూ వివాదానికి చెక్ పెట్టేందుకు
# ప్రభుత్వం కసరత్తు

- సచివాలయంలో మంత్రుల కమిటీ భేటీ
- సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కార్యాచరణ



**అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 04:** హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్, రెవెన్యూ ,జీహెచ్ఎంసీ,అటవీ ,హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. వివరాలు 2లో



## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో
# కేసీఆర్ భేటీ

- రజతోత్సవ సభ ఏర్పాటు.. కార్యక్రమాలపై దిశానిర్దేశం

**అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 04:** హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నేతలతో మాజీ సీఎం , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం అయ్యారు. ఎర్రవల్లిలోని వివరాలు 2లో

## కొనుగోలు కేంద్రాల వద్ద
# చర్యలు చేపట్టాలి

- అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 04:**

తెలుగు రాష్ట్రాలో నిన్న వర్షం బీభత్సం సృష్టించింది. ఇటు తెలంగాణ, అటు ఏపీలో వడగండ్లతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. వడండ్ల వాన దాటికి పలు ప్రాంతాల్లో పంటలు నీట మునిగా యి. కొన్ని ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షా ల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి నివేదికను అందించాలని అగ్రికల్చర్ అధికారు లకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం రాసులపై కప్పేందుకు కవర్లు లేక.. పలు ప్రాంతాల్లోని కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిచినట్టు తమ దృష్టికి వచ్చిందని మంత్రి అన్నారు. మార్కెట్‌లోకి వచ్చిన ధాన్యాం తడవకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మార్కెట్‌కు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడూ గోడౌన్‌లలోకి తరలించాలని ఆదేశించారు. రానున్న రోజుల్లోనూ రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది.వర్షాల పట్లా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడూ పరిస్థితులను పరిశీలిస్తూ రైతులకు ఎలాంటి నష్టం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా
# ఎన్. గౌతంరావు

- ఈనెల 23న పోలింగ్..25 ఫలితాలు



**అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 04:** హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతం రావు పేరును ఖరారు చేసింది బీజేపీ హైకమాండ్. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ పదవీకాలం మే 1తో ముగియనుంది. దీంతో వివరాలు 2లో



## చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం 'లోగో'

# జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

- గతంలో ఇలాంటి ఘటనలు చూశామా..? : కేటీఆర్



**అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 04:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఎంతోగానో కలిసివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా హెచ్‌సీయూలో చూశామా అని కాంగ్రెస్‌ను ఆయన నిలదీశారు. ఈ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్‌ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల వివరాలు 2లో



## ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న
# సహాయ చర్యలు

**అక్షర వేదం/నాగర్ కర్నూల్,ఏప్రిల్4:** జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ వద్ద సొరంగంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు గురువారంతో పూర్తవడంతో శుక్రవారం నుంచి మట్టి తొలగింపు పనులను ముమ్మరం చేశారు. సొరంగం నుంచి ఉబికి వస్తున్న ఊట నీటిని తోడిపోస్తూ స్టీల్, వ్యర్థాలను బయటకు తరలిస్తున్నారు. శుక్రవారం టన్నెల్ లోపల జరుగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సమీక్ష నిర్వహించారు. వివరాలు 2లో

## శ్రీరామనవమి శోభాయాత్రకు
# భారీ బందోబస్తు

- ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నగర పోలీసులు
- సమన్వయ సమావేశంలో సిపి వెల్లడి

**అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 04:** నగరంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభాయాత్ర సందర్భంగా పోలీసులు ప్రత్యేక చర్యలతో పాటు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. నగరంలో నిర్వహించే శోభాయాత్రకు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, శోభాయాత్రను శాంతియుతంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నగర సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్



పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. వివరాలు 2లో



# చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం 'లోగో'

**● ఆవిష్కరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 04 : వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం లోగోను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాల వైస్–ఛాన్సలర్ల సమావేశం అనంతరం ముఖ్య మంత్రి ఈ లోగోను ఆవిష్కరించారు. ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొ.గంటా చక్రపాణి, జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వీసీ ప్రొ.గంగాధర్, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర విధాన పత్రం రూపొందించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని చెప్పారు. వివిధ రాష్ట్రాల్లో జరిపిన పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ఇప్పటివరకు విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ(లోక్‌సత్తా జేపీ) వివరించారు. విద్యా వ్యవస్థలో తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం.నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు ప్రొ.పీఎల్ విశ్వేశ్వరరావు, డా.చారుకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివా రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

తన నివాసంలో బీఆర్ఎస్ నేతలతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ రజతోత్సవ కార్యక్రమాలపై బీఆర్ఎస్ నేతలతో చర్చించారు. వరంగల్‌లో ఏర్పాటు చేయబోయే మహాసభకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయట్లేదని..హామీలు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నేతలకు కేసీఆర్ చెప్పినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడూ ఎంగడుతూ..ప్రజలకు అండగా ఉండాలని బీఆర్ఎస్ నేతలకు అధినేత కేసీఆర్ తెలిపినట్లు సమాచారం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్లు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ నేతలు అధినేత కేసీఆర్‌కు దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్లు తెలుస్తోంది.

# శాంతిభద్రత పరిరక్షణలో రేవంత్ ప్రభుత్వం విఫలం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 04 : శాంతి భద్రతలు కాపాడటంలో రేవంత్ సర్కార్ ఘోర వైఫల్యం చెందిందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గత వారం రోజుల్లోనే నలుగురు మహిళలపై అత్యాచార ఘటనలు జరిగాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. మేడ్చల్ ఎంఎంటీఎస్ మహిళా బోగిలో ఉన్నప్పటికీ మహిళపై అత్యాచారం జరిగింది. సంగారెడ్డి కందిలో భర్తను కట్టేసి మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ గుడి దగ్గర మహిళపై సామూహిక అత్యాచారం జరిగింది. మార్చి 31న జర్మనీ మహిళపై పహాడీ షరీఫ్‌లో అత్యాచారం జరిగింది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే హోం మంత్రిగా ఉన్నా ఇన్ని అత్యాచారాలు జరగడం ఏందీ? ఘోరమైన ఘటనలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి వాటిపై కనీసం సమీక్షలు ఎందుకు పెట్టలేదు? రాష్ట్రంలో ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతుంటే, క్రైమ్ రేట్ పెరుగుతుంటే పోలీసులు మాత్రం తెలంగాణ భవన్ (బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం) చుట్టూ తిరుగుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా సైనికులపై అక్రమ కేసులు పెట్టే పనిలో బిజీగా ఉన్నారు. నిన్న ఒక్కరోజే బీఆర్ఎస్ సోషల్ మీడియాపైన తెలంగాణ పోలీసులు 16 కేసులు నమోదు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం

(మొదటి పేజీ తరువాయి)

తొలుత బుధవారం సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఆమోదించగా, గురువారం కూడా రాజ్యసభలో 12 గంటల పాటు చర్చించిన తరవాత బిల్లు ఆమోదం పొందింది. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ఇదో చరిత్రాత్మక మలుపు అని హర్షం వ్యక్తంచేశారు. కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన.. తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించాయి. ముఖ్యంగా ముస్లిం మహిళలు, పేద ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసింది. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయ్యింది. ఈ బిల్లుతో ఇప్పుడు సామాజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి మనం ప్రవేశిస్తున్నాం. ప్రతి పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మేం కట్టు–బడి ఉన్నాం. ఇదే మార్గంలో పయనిస్తూ బలమైన, సమ్మిళిత భారత్‌ను కలిసి నిర్మిద్దామని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రస్తుతం బిమ్‌స్టెక్ సదస్సు నిమిత్తం థాయ్‌లాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. వక్ఫ్ సవరణ బిల్లు, ముసల్మాన్ వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం ఓ చరిత్రాత్మక మలుపు అని పేర్కొన్నారు. సామాజిక,ఆర్థిక న్యాయం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి కోసం మన సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టం అని అభివర్ణించారు. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులు, చర్చల్లో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలుతెలిపారు. ఇందులో సవరణల కోసం పార్లమెంటరీ కమిటీకి తమ విలువైన సూచనలు పంపిన పౌరులకు ప్రత్యేక ధన్యవాదాలని ప్రధాని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. సుదీర్ఘ చర్చ తర్వాత బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు, 'ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహార) బిల్లు'కు.. గురువారం రాజ్యసభ కూడా ఆమోదముద్ర వేసింది. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది. వక్ఫ్ బిల్లు పేరును...యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్–యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది.

# కంచ గచ్చిబౌలి భూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్‌ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. "కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం" అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. "హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా.. అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకనుగుణంగా తెలంగాణలోనూ అటవీ భూమి కోసం మార్చి 15న కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. అక్కడింకా అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ప్రారంభం కాకుండానే చెట్లను నరికివేయడంలో ఆంతర్యమేమిటి?" అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లోనే వందెకరాల్లో చెట్ల నరికివేత ఎంతో తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించారు. ఎవరు ఎంతటి స్థాయిలో ఉన్నా.. చట్టానికి అతీతులు కాదని వ్యాఖ్యానించారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు పిటిషన్ తయారు చేయాలని అమికస్ క్యూరీకి నిర్దేశించింది. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతంరావు

(మొదటి పేజీ తరువాయి)

కొత్త ఎమ్మెల్సీ ఎన్నికకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు మార్చి 24న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ. దీంతో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావు పేరును ఖరారు చేసింది హైకమాండ్. మరికాసేపట్లో గౌతం రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగనుండగా.. ఏప్రిల్ 9 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఇక ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 25న ఫలితాలను ప్రకటించనున్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజవర్గం ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ అమలులోకి వచ్చింది.


# ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయ చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సహాయక బృందాలు తమకు కేటాయించిన పనిని పూర్తి స్థాయిలో చేపడుతూ వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. టన్నెల్ లోపల అత్యధికంగా పేరుకుపోయిన స్టీలును లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల 24 గంటల పాటు 5 ఎస్కావేటర్లు స్టీలు భాగాలను, ప్రమాద ప్రదేశంలో భారీగా ఉన్న రాళ్లను లోకో ట్రైన్ ప్లాట్ ఫామ్ పైకి తరలిస్తూ, మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. 100 మీటర్ల వరకు పునరుద్ధరించిన కన్వేయర్ బెల్టు ద్వారా మట్టి , బురదను బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. . టన్నెల్ లోపల ఉన్న ఊట నీటిని నిరంతరం బయటకు పంపింగ్ చేస్తున్నట్లు తెలియ జేశారు. సహాయక బృందాలకు అవసరమైన వసతులను కల్పిస్తూ, ఆహారం, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వివరించారు. సమీక్షలో ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి, దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, నీటిపారుదల శాఖ డీఈ శ్రీనివాసులు, జీఎస్ఐ అధికారులు రాజ్ కుమార్, జేపీ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి శోభాయాత్రకు భారీ బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి)



శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరుగకు ండా 20 వేల మంది పోలీసులతో పటిష్ఠ బందో బస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. యాత్రలో షీటీమ్స్, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను డ్రోన్‌లు, సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షి స్తామని తెలిపారు. సీతారాంబాగ్ నుంచి హను మాన్ వ్యాయామశాల వరకు కొనసాగుతున్న శ్రీరామ నవమి శోభా యాత్రలో విగ్రహాల ఎత్తు గురించి జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. యాత్రను మధ్యాహ్నం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ట్రయల్ రన్ చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు డ్రోన్లను వినియోగించేందుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. పెద్ద శబ్దాలతో డీజే వినియోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా, సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. శోభా యాత్ర ప్రశాంతంగా ముగిసేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ.. శోభా యాత్రలో ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ల మరమ్మతు, లైటింగ్, వసతులు ఏర్పాటు– చేస్తున్నామని తెలిపారు. మంగళ్‌హాట్ నుంచి పురానాపూల్, జుమ్మేరాత్ బజార్, సిద్ది అంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, కోఠి, ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా మీదుగా హనుమాన్ వ్యాయామశాల వరకు ఓపెన్ టాప్ జీప్‌లో ప్రయాణిస్తూ రూట్‌ను పరిశీలించారు. ఈసమన్వయ సమావేశంలో అడిషనల్ సీపీ విక్రం సింగ్ మాన్, జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్, డీసీపీలు, భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యులు, ఆర్ అండ్ బీ, విద్యుత్, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, జలమండలి, ఆర్టీఏ, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

(మొదటి పేజీ తరువాయి)

ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తు న్నట్లు కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో అది చనిపోయింది. ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

# అమెరికా నుంచి 682 మంది వెనక్కి రాక

**● పార్లమెంటుకు నివేదించిన కేంద్రమంత్రి**



అక్షర వేదం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 4: డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 682 మంది భారతీయులు బహిష్కరణకు గురయ్యారు. ఈ విషయాన్ని శుక్రవారం భారత విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ పార్లమెంట్‌లో వెల్లడించారు. ట్రంప్ ఇప్పటికే అనేక దేశాలకు చెందిన అక్రమ వలసదారుల కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా సరైన పత్రాలు లేకుండా అక్రమంగా తమ దేశంలోకి వచ్చిన, నివసిస్తోన్న వారిని స్వదేశాలకు పంపిస్తున్నారు. అలా జనవరి నుంచి ఇప్పటి వరకుమనదేశానికి చెందిన వారు 682 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. బహిష్కరణకు గురైన వారిలో చాలామంది చట్టవిరుద్ధంగా అమెరికాలోకి ప్రవేశించడానికి ప్రయత్నించిన వారే కావడం గమనార్హం. వారిని అమెరికా సరిహద్దులోనే అరెస్టు చేసి, వెరిఫికేషన్ తర్వాత భారత్‌కు తిరిగి పంపారు. అయితే దీనివల్ల అక్కడ నుంచి వచ్చే రెమిటెన్స్ పైఎలాంటి ప్రభావం ఉండదని మంత్రి వెల్లడించారు. అక్రమ వలసలకు కారణమవుతోన్న ఏజెంట్లు, మానవ అక్రమ రవాణా సిండికేట్లపై దర్యాప్తులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. డంకీ మార్గాల ద్వారా ఈ వలసలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదకర పరిస్థితుల్లో అంతర్జాతీయ సరిహద్దులు దాటించుకుంటూ చట్టవిరుద్ధంగా ఏజెంట్లు ఓ దేశంలోకి పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# జింకలపై కుక్కల దాడులు



అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 04 : హెచ్‌సీయూ భూముల్లో చెట్లను తొలగించడంతో అందులోని వన్యప్రాణులకు ఇబ్బంది కలుగుతుంది. వందలాది జింకలు, వేలాది నెమళ్లకు ఆవాసాలు లేకుండాపోయాయి. దీంతో జింకలు, నెమళ్లపై వీధి కుక్కలు దాడులకు పాల్పడుతున్నాయి. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అక్షర వేదం/అలంపూర్/రాజోలి:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోళి మండల కేంద్రంలో సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే పలువురికి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోళి మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 13 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో,ఎమ్మార్వో ఎంపీడీవో,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కరెంట్ షాక్‌కు గురై మరణించిన శివ పార్థివ దేహానికి నివాళులర్పించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



**అక్షర వేదం/ వనపర్తి :** వనపర్తి మండలం చిన్న గుంట పల్లె గ్రామానికి చెందిన శివ నిన్న శ్రీరామనవమి ఏర్పాటు లో భాగంగా కరెంట్ షాక్ గురై మరణించిన విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి శివ పార్థీవదేహానికి నివాళులర్పించడం జరిగింది. శివ తమ్ముణ్ణి, కొడుకును ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబాని అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధైర్యంగా ఉండమని మనోధైర్యం చెప్పారు.

## భాజపా ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి




**అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 04:** పెద్దపల్లి బిజెపి జిల్లా స్థాయి సమావేశం శుక్రవారం గోదావరిఖని శ్రీ సరస్వతి శిశు మందిర్ శారదానగర్ లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా అల్జాపురం శ్రీనివాస్, పెద్దపల్లి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు వెర్రవెల్లి రఘునాథ్ రావు, బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి పాల్గొని మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని, ఈనెల 6, 7 తేదీలలో గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పార్టీ జెండాలు ఆవిష్కరించి, దేశ ప్రధాని మోడీ చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు, వికసిత్ భారత్ ఉద్దేశాన్ని దేశ ప్రజలకు వివరించాలని, ప్రతి కార్యకర్త పాల్గొనేలా చొరవ చూపాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బల్మూరి అనిత, చల్లా నారాయణ రెడ్డి, కన్నం ఎంకన్న, కార్యక్రమ నిర్వాహకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్, కోడూరు రమేష్, బోడగుంట సుభాష్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రీన్ స్టార్స్ యూత్ యువజన సంఘం భవనం నిర్మాణం కోసం ఎమ్మెల్యేకు వినతి

**అక్షరవేదం/రామడుగు, ఏప్రిల్ 04:** రామడుగు మండలం వెంకట్రావుపల్లి గ్రామంలోని గ్రీన్ స్టార్స్ యూత్ యువజన సంఘం భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతి పత్రం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇట్టి విషయానికి సానుకూలంగా స్పందించి త్వరలోనే కట్టిఇస్తాను అని మాట ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ కార్యకర్తలు కత్తి మధుకర్ పొన్నం మహేష్ చొప్పదండి అనిల్ పూసాల వేణు దైవాల సాయి గ్రీన్ స్టార్ యూత్ ప్రెసిడెంట్ వెదిర మధు అబ్దుల్ నబి పాల్గొన్నారు.

## అయిజ మున్సిపాలిటీలో వార్డ్ ఆఫీసులను వెంటనే ఏర్పాటు చేయాలి

- భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ అధ్యక్షుడు కంపాటి భగత్ రెడ్డి



**అక్షర వేదం/అలంపూర్/అయిజ:** అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో,తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. 15 వ ఆర్థిక సంఘం నిధులకు అర్హత సాధించిన అయిజ మున్సిపాలిటీ కమిషనర్ మరియు అధికారులకు కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. అయిజ మున్సిపాలిటీలో ప్రస్తుతం 26 వార్డులు ఉన్నవి. పెరిగిన జనాభా దృష్ట్యా వార్డుల సంఖ్యను పెంచుతూ,ప్రతి వార్డులలో వార్డు ఆఫీసులను ఏర్పాటు చేయాలి. మున్సిపాలిటీలలో వార్డు స్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి,పాలనను మరింత సులభతరం చేయడానికి వార్డు ఆఫీసర్ల పాత్ర కీలకం. ప్రజా ప్రతినిధులతో వార్డు కమిటీలు ఉన్నా,వారిని సమన్వయం చేసుకోవడంతో పాటు,వార్డు స్థాయిలో సమస్యలను పరిష్కరించుటకు వార్డు ఆఫీసర్లను ఉపయోగించుకోవాలి. మున్సిపాలిటీలో కీలకమైన హరితహారం, పారిశుద్ధం,నందనవనం,మహిళా సంఘాలను,బలోపేతం చేయటం, కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని పెంచడంలో వార్డు ఆఫీసర్ల ఉపయోగం ఉన్నది. వార్డు ఆఫీసర్లు, వార్డు కమిటీల,ద్వారా ప్రజలకు పాలన మరింత చేరువ అవుతుందని ప్రజల,సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని, దానికోసం ప్రతి వార్డులలో,వార్డు ఆఫీసును ఏర్పాటు చేసి,వార్డు ఆఫీసర్లను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ ప్రదీప్ స్వామి, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు లక్ష్మణాచారి,కిసాన్ మోర్చా అధ్యక్షులు ఈ.విరేష్ గౌడ్, నాయకులు బెల్లంకొండ నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ చిన్ని కృష్ణ,బూత్ అధ్యక్షులు ఎం.సోమశేఖర్,జి.రాజశేఖర్, కే.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు మరణించిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

- టి.ఆర్.ఎస్.రాష్ట్ర సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు




**అక్షర వేదం/అలంపూర్/అయిజ:** జోగులాంబ గద్వాల జిల్లాలోని నిన్న కురిసిన అకాల వర్షానికి నిరుపేద కుటుంబాలు,పశువులు మరణించాయి. ఈ విపత్తుని జాతీయ విపత్తుగా పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం వారిని అన్ని విధాల ఆదుకోవాలని మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఒక్కో కుటుంబానికి 10 లక్షలు రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని అలాగే వారికి ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయాలని అలాగే చనిపోయిన పశువులకు, పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం మనీ అన్నారు. గతంలో మా ప్రభుత్వం చాలా కుటుంబాలకు న్యాయం చేశారని అలాగే ఇప్పుడు కూడా ఆ విధమైన ఆలోచన చేసి సత్వరమే విచారణ చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.

## సొంత నిధులతో బోర్ బావి తవ్వించి త్రాగునీరు సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**అక్షర వేదం/వనపర్తి :** గోపాల్ పేట్ మండల కేంద్రం హనుమాన్ల గడ్డ రామ్ నగర్ కాలనీలో గత కొంతకాలంగా ఏర్పడిన తాగునీటి సమస్యను పరిష్కరించారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే తన సొంత నిధులతో బోరుబావిని తవ్వించి అందుకు సంబంధించిన మోటర్, విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేయించారుఈ క్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే బోరు బావిని ప్రారంభించారువేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కాలనీలో బోరుబావి తవ్వించి తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కాలనీవాసులు మండల కేంద్ర ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యశీలరెడ్డి, శివన్న, శివాలు, కొంకి వెంకటేష్, గంట వెంకట్ రెడ్డి, కొంకలి కృష్ణయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జై బాపు, జై భీమ్,జై సంవిధాన్

**అక్షర వేదం/మరిపెడ :** జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఉమ్మడి తాళ్ళఉక్కల్ గ్రామంలో ప్రతిజ్ఞ చేయడం జరిగింది అందులో భాగంలో మరిపెడ ఎస్సీ కాలనీలో సన్న బియ్యం రేషన్ షాపును ఓపెన్,సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేయడం జరిగింది ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ, సమానత్వంను బిఆర్ఎస్ బీజేపీ హరిస్తుందని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. అదేవిధంగా మన ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని తెలియజేసారు. జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి , కాంగ్రెస్ యువ నాయకుడు నూకల అభినవరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు యాదవ్, టౌన్ ప్రెసిడెంట్ ఎస్.కె తాజుద్దీన్,సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, కొండం దశరథ్ గౌడ్, మాజీ సర్పంచ్ రామ్లాల్ నాయక్, శ్రీపాల్ రెడ్డి,గుగులోత్ రవి నాయక్,అఫ్జల్,సోమన్న గౌడ్, యూత్ ప్రెసిడెంట్ నరేష్, యూత్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ నాయక్, అల్వాల ఉపేందర్, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణి పథకం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే విజయుడు



**అక్షర వేదం/అలంపూర్/అయిజ:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం సంకాపురం గ్రామ పరిధిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు, విజయుడు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అలంపూర్ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతానని,ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని పూర్తి స్థాయిలో ప్రజలకు అందిస్తామని అన్నారు. అనంతరం,ఎమ్మెల్యే కి మరియు ప్రజా ప్రతినిధులకు ప్రజలు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అయిజ మండల తహసిల్దార్ జ్యోతి,సింగిల్ విండో డైరెక్టర్ సంకాపురం రాముడు,మాజీ జడ్పీటీసీ పుష్ప నరసింహారెడ్డి,అయిజ మండలం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి వావిలాల రంగారెడ్డి,మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు గోపాల్,మాజీ జడ్పీటీసీ మనుమంత్ నాయడు,మాజీ ఎంపీపీ సుందర్ రాజు,మాజీ సర్పంచ్ లు తాయప్ప, బిందాస్,సత్య రెడ్డి,దేవబండ గౌడ్,భద్రయ్య,మాజీ ఎంపీటీసీలు నర్సింహా రావు,ఉమేష్ గౌడ్, సిందనూర్ భ్రమయ్య,బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అయిజ అధ్యక్షులు మాల వీరేష్,బిఆర్ఎస్వి అయిజ మండల అధ్యక్షులు బింగిదొడ్డి మత్తలి, గోవర్ధన్,శ్రీను,వీరేంద్ర, ప్రభుత్వాధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ధరూర్ పోలీస్ స్టేషన్ నూతన భవనానికి భూమి పూజ

- చేసిన డా.జితేందర్ ఐపీఎస్.డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ



**అక్షర వేదం/గద్వాల/ధరూర్:** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలో అత్యాధునిక అంగులతో ధరూర్ మండల పోలీస్ స్టేషన్ నూతన బిల్డింగ్ నిర్మాణంను త్వందరలో పూర్తి చేసి ప్రజా సేవల నిమిత్తం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని డా.జితేందర్, ఐపీఎస్,డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,తెలంగాణ తెలిపారు. ధరూర్ పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి నేడు డీజీపీ,పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి,గద్వాల్ ఎమ్మెల్యే.బి.కృష్ణ మోహన్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్,ఎం.రమేష్, ఐ.పి.ఎ.స్,మల్టీ జోన్-II ఐజిపి వి.సత్యనారాయణ, ఐపీఎస్, జోగులాంబ జోన్ -7,డి.ఐ.జి.ఎల్. ఎస్.చౌహాన్,ఐపీఎస్,జిల్లా ఎస్పీ.టి శ్రీనివాస రావు ఐపీఎస్,పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్,ఈ.ఈ. వై.బి.శ్రీనివాస రావు తో కలిసి భూమి పూజ నిర్వహించి శంకు స్థాపన శిల పలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి.జి.పి.మాట్లాడుతూ అత్యాధునిక అంగులతో ధరూర్ మండల కేంద్రం లో పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని 2 కోట్ల 65 లక్షలతో నిర్మించడం జరుగుతుందని అందుకు సంబంధించి నేడు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరికీ పోలీస్ స్టేషన్ అందుబాటులో ఉండి పారదర్శకంగా సర్వత్ర సేవలు అందించేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరూర్ మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చెయ్యడం అభినందనీయం అని,ధరూర్ మండల ప్రజల 30 ఏళ్ల కల నెరవేర బోతుందని,పోలీస్ స్టేషన్ వెళ్లాలంటే డ్యాం దగ్గరికి వెళ్ళవలసిన పరిస్థితి ఉండేది కానీ నేటితో ఆ సమస్యను పరిష్కరించడం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నిర్మాణంకు భూమి పూజ చేయడం జరిగిందని,త్వరలోనే ప్రజలకు అందుబాటులో పోలీస్ స్టేషన్ ఏర్పాటు కావడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని గద్వాల్ టౌన్ లో మరో పోలీస్ స్టేషన్ ఏర్పాటు,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్,కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ నిర్మాణం మరియు సర్కిల్ కార్యాలయాన్ని అప్ గ్రేడ్ చెయ్యడం గురించి ఎమ్మెల్యే డీజీపి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పి.వై మొగిలయ్య,మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు,గద్వాల్ సిఐ టంగుటూరి శ్రీను,ధరూర్ ఎస్సై శ్రీహరి,హౌసింగ్ కార్పొరేషన్ ఏ.ఈ అనీల్ శాస్త్రి,ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు పాల్గొన్నారు.

## 27న బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభ విజయవంతం చేయాలి




**అక్షర వేదం/మరిపెడ:** డోర్నకల్ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మీద ఇంత త్వరగా ఊహించలేనంత వ్యతిరేకత వస్తుంది అని మనం అనుకోలేదని, కాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి ఏమన్నాడు... మహిళలకు ఇస్తా అన్న 2500/-,పింఛన్లు 4000/- పెంచుతా అని,దివ్యాంగుల పించన్ 6000 రైతు బంధు 15000 ఇస్తా అని,ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారం ఇస్తా అన్నాడు ఇపుడు ఆ పథకాలు ఎటుపోయయ్ అని అడుగుతున్నమీ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరుస్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రస్తుత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల తెలంగాణ రాష్ట్రం వెనకబడిపోయే ప్రమాదం ఉంది కాబట్టి,వీరి చేతుల్లో నుండి రాష్ట్రన్ని ప్రజల్ని కాపాడుకోవాల్సిన అవసరం మన బి ఆర్ ఎస్ పార్టీ కి ఉందనిమూసి సుందరికారణ పేరుతో చుట్టూ పక్కల ఉన్న పేదల ఇండ్ల పై జులుం చూపిస్తూ,లక్ష యాబై కోట్ల సొమ్ము కాలయాపన చేసే పరిస్థితిహెచ్.సి.యు భూముల విషయం లో కనీస అవగాహన లేకుండా ముందుకు వెళ్లే ప్రయత్నం,అక్కడ విద్యార్థులను ఇబ్బంది పెట్టే ప్రక్రియ మొదలు పెట్టడంపార్టీ మారిన ఎమ్మెల్యే ల విషయంలో సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిన రేవంత్ రెడ్డి తీరులో మార్పు రాకపోవడం శోచనీయంఈ కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యులు మాట్లాడితే అక్రమ కేసులు పెట్టి వేధించడం ఒక్కటే తెలుసుస్థానిక ఎమ్మెల్యే ని తానంచర్ల లో రైతు బంధు రాలేదని ఒక రైతు అడిగితే మా దగ్గర పైసాల్ లేవు అనబట్టేఇవాళ ఒక్క చెరువులో కూడా నీళ్లు నింపే ప్రయత్నం చేయని ప్రస్తుత ప్రభుత్వంఎండుతున్న పొలాలు చూస్తుంటే ప్రాణం తరుక్కు పోతుందనిప్రజా సమస్యలపై బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని,ప్రజలకు అండగా కేసీఆర్ ఉన్నాడని అన్నారుఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభ విజయవంతం చేయాలని కోరిన సత్యవతి రాథోడ్గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజనతాండలను,గూడెంలను గ్రామ పంచాయితీ లు చేసిన ఘనత కేసీఆర్ ది,బి ఆర్ ఎస్ పార్టీ ది అని సత్యవతి రాథోడ్ అన్నారుకార్యక్రమంలో పాల్గొన్న డోర్నకల్ మాజీ శాసనసభ్యులు శ్రీ డి యస్ రెడ్యానాయక్ , జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎంపీ శ్రీమతి మాలోత్ కవిత

# తడిసిన మిర్చి బస్తాలను తక్షణమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలి

- వ్యవసాయ మార్కెట్ ఎదురుగా జాతీయ ప్రధాన రహదారిపై రైతులతో కలిసి భారీ రాస్తారోకో నిర్వహించిన బహుజన మేధావి డాక్టర్ వివేక్
- మార్కెట్ చైర్మన్ సుధాకర్ వచ్చి హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమణ

ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ తో ఫోన్ లో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని కోరారు



అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా: గత రాత్రి అకాల వర్ష కారణంగా మహబూబాబాద్ జిల్లాలో తడిసిన మిర్చి బస్తాలను తక్షణమే కొనుగోలు చేయాలని. వాటికి మద్దతు ధర కల్పించాలని లిబహుజన మేధావి డాక్టర్ వివేక్ లి మార్కెట్ ఎదురుగా ఉన్న నేషనల్ హైవే రోడ్డు మీద ధర్నా రాస్తారోకో నిర్వహించారు... అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... దేశానికి వెన్నెముకగా ఉన్న రైతులను పట్టించుకోని ప్రభుత్వం వున్న ఒక్కటే లేకున్న ఒక్కటే అని, రైతులను ఏడిపించిన ప్రభుత్వాలు ఎక్కడ ఏనాడు కూడా ప్రభుత్వాలు నిలువలేదని గుర్తు చేశారు.. జోరు వర్షంలో రైతుల మిర్చి బస్తాలు తడిసి ముద్దయితున్న తరుణంలో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్న కూడా, వాళ్ల బాధలు చూడకుండా, మార్కెట్లో కనీస వసతులు కల్పించని అధికారులు సిగ్గుతో తల దించుకునేలా వ్యవహరించడం పై మండిపడ్డారు... తడిసిన మిర్చి బస్తాలు కొనగోలు చేయకపోతే రైతులకి ఉరి తాడు శరణ్యమని అక్కడ ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చెందారు... గత రెండు రోజుల నుండి మిర్చి బస్తాలు కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డాక్టర్ వివేక్ విరుచుకుపడ్డారు... ప్రభుత్వం జోక్యం చేసుకొని తక్షణమే మిర్చి రైతులకు గిట్టుబాటు ధర 26వేల రూపాయలు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిర్చి రైతులకు మార్కెట్ యార్డులో మిర్చి బస్తాలు తడవకుండా తాడిపత్రి తదితర సౌకర్యాలు కల్పించాలని మార్కెట్ చైర్మన్ ని డిమాండ్ చేశారు.. మార్కెట్ చైర్మన్ సుధాకర్ వచ్చి మద్దతు ధర కల్పిస్తాం మిర్చి రైతులకు ప్రభుత్వం తప్పకుండా ఆదుకునే హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమణ చేశారు....శనివారం ఆదివారం సెలవు ఉన్నా సరే మిర్చి రైతులకు కాంటలు చేసి ఇంటికి పంపించాలని వివేక్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్. విష్ణు నాయక్, డి.యస్.ఎఫ్.ఐ రాష్ట్ర నాయకులు కెలోత్ సాయి కుమార్,భూక్యా శ్రీకాంత్,గుగులోత్ సూర్య ప్రకాష్,ఎల్.యస్.ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్, ఎల్.స్.ఓ నాయకులు జవహర్ లాల్, మాలోతు రమేష్, శంకర్,చంద్రశేఖర్,వినయ్,రైతులు విజయ బాయి,రవి,శ్రీను రైతుల పాల్గొన్నారు

# వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలనా...

- పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు , దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



అక్షర వేదం/ వనపర్తి: వనపర్తి పట్టణం రాజపేట శివారులోని 73/2 సర్వే నెంబర్ లో గల ఎకరం స్థలంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించనున్నట్లు వనపర్తి తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తో కలిసి వనపర్తి మేఘా రెడ్డి స్థల పరిశీలన చేశారుస్థలాన్ని పరిశీలించిన మంత్రి జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి స్థలం చాలా అనుకూలంగా ఉందని వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారుఈ పార్టీ కార్యాలయం నిర్మాణంతో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు ఎంతగానో అణువుగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారుకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి యువత నిరసన ధర్నా యొక్క గోడ ప్రతి ఆవిష్కరణ



అక్షర వేదం/మరిపెడ: లంబాడీల ఐక్యవేదిక మరిపెడ మండలం ఇన్చార్జి గూగులోతు దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో లంబాడీల ఐక్య వేదిక మరిపెడ మండల కార్యాలయం లో శాంతి యుత నిరసన ర్యాలీ మరియు శాంతి యుత నిరసన ధర్నా యొక్క గోడ ప్రతి ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ నియోజకవర్గ లంబాడీల ఐక్య వేదిక ఇంచార్జ్ ప్రవీణ్ నాయక్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ సూచనల మేరకు ఏప్రిల్ నెల ఆరవ తారీకు న తలపెట్టిన శాంతియుత నిరసన ర్యాలీ మరియు శాంతియుత నిరసన ధర్నా కు లంబాడీ సంఘాల ప్రతినిధులు కచ్చితంగా ప్రతి ఒక్కరు హాజరవ్వాలని కోరడం జరిగింది మన అందరికీ తెలిసిన విధంగా మాకుల భావసింగ్ బావ క్షేత్రంలో వెంకటేశ్వర స్వామి పేరు మీద పూజలు జరుగుతున్నాయి దాని పక్కనే దండి మ్యారామ యాడీ పేరు మీద ఆదివాసి గిరిజన లంబాడీలు తమ యొక్క మొక్కలను యాట పోతుల రూపంలో కోళ్ల రూపంలో చెల్లించుకుంటా ఉంటారు అతి పురాతనమైన దండి మ్యారామ యాడీ గుడిని పెద్దగా కట్టిన పిమ్మట అట్టి దేవాలయంలో జగజ్జనని దండి మ్యారామ యాడీ పేరు మీద లేదా జగజ్జనని మ్యారామ యాడీ లేదా జగజ్జనని జగదాంబ మాత పేరు మీద విగ్రహావిష్కరణ జరగాల్సి ఉండగా ఆదివాసి గిరిజన లంబాడీలను కించపరిచే విధంగా సభ్య సమాజం ముందు లంబాడీలను అవమానించి మారెమ్మగా కొత్త విగ్రహాన్ని ప్రతిష్ట కు పూనుకున్న కారకులను వెంటనే విధుల నుండి తొలగించాలని అలాగే 40 లక్షల ఆదివాసి గిరిజన లంబాడీల మనోభావాలను కించపరిచిన సదరు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అలాగే విగ్రహ ప్రతిష్ట కేవలం జగజ్జనని దండి మారాయా యాడీ పేరు మీద లేదా జగజ్జనని మ్యారామ యాడీ పేరు మీద లేదా జగజ్జనని జగదంబ మాత పేరు మీద విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం చేయాలని కోరడం జరిగినది లేనియెడల అట్టి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాన్ని అడ్డుకుంటాని లంబాడీల ఐక్య వేదిక ద్వారా హెచ్చరిస్తున్నామని తెలిపారు.దీనికి సంబంధించి జిల్లాలో ఉన్న లంబాడీ కుల సంఘాల నాయకులు అందరిని సంప్రదించడం జరిగిందని అన్ని కుల సంఘాల నాయకులు వస్తామని మాటివ్వడం జరిగిందని తెలియజేశారు ఇప్పటివరకు మద్దతు తెలిపిన సంఘాలలో ముఖ్యంగా గోర్ సభ, లంబాడి హక్కుల పోరాట సమితి, లంబాడి హక్కుల పోరాట సంఘం అలాగే టెస్టా ఉద్యోగ సంఘం మరియు సేవాలాల్ సేన నాయకులు మద్దతు తెలిపారని తెలియజేశారు మరిపెడ మండల సెక్రెటరీ మోహన్ నాయక్ పాల్గొన్నారు

# పెండింగ్‌లో ఉన్న 219 కోట్ల ట్రైకార్ రుణాలివ్వాలని ఏప్రిల్ 7న ఛలో గిరిజన సంక్షేమ భవన్



అక్షర వేదం/మరిపెడ: గిరిజన సంఘాల జేఏసీ పిలుపు.ట్రైకార్ లో 2019-21 సంవత్సరాల్లో శాంక్షన్ అయి చెక్కులు సిద్ధంచేసి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు పడని లబ్ధిదారులు ఏప్రిల్ 7 న హైదరాబాదులోని గిరిజన సంక్షేమ భవన్ ముందు జరిగే నిరసన కార్యక్రమానికి లబ్ధిదారులు తరలిరావాలని గిరిజన సంఘాల జేఏసీ విజ్ఞప్తి చేసింది. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్,తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్ లు విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకాన్ని రాష్ట్రప్రభుత్వం హడావిడిగా ప్రారంభించడం వలన ట్రై కార్ సంస్థ పూర్తిగా నిర్వీర్యమవుతుందనే అనుమానాలు కలుగుతున్నా యన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం ట్రైకార్ సంస్థ ద్వారా 2019-2021 సంవత్సరాల్లో గిరిజన యువతి యువకుల నుండి వేలాది దరఖాస్తులను స్వీకరించి అందులోనుండి 30 వేల మందికి రుణాలను మంజూరు చేస్తూ లబ్ధిదారులుగా గుర్తించిందన్నారు. వీరి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడానికి 219 కోట్ల రూపాయల చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని అన్నారు.30 వేల మంది గిరిజన యువతీ యువకులకు రుణాలను మంజూరు చేసి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు వేయకుండా రద్దు చేయాలనే కుట్రలు చేస్తోందని ఆరోపించాయి. ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయకుండానే హడావిడిగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టడం లబ్ధిదారుల్లో తీవ్ర ఆందోళన కలుగుతోందని అన్నారు.వీరందరూ రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కొరకు కొత్తగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి వెళితే ఇప్పటికే రుణాలు తీసుకున్నట్టు చూపిస్తూ ఆన్ లైన్ దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ట్రై కార్ సంస్థలో పెండింగ్ లో ఉన్న 219 కోట్ల రుణాలను తక్షణం విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయకపోతే ఏప్రిల్ 7 వ తేదీన చలో గిరిజన సంక్షేమ భవన్ ముందు శాంతియుతంగా నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రైకార్ లబ్ధిదారులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు

# జయంతి సభలను విజయవంతం చేయాలి: కెవిపిఎస్ మరిపెడ మండల కమిటీ



అక్షర వేదం/మరిపెడ: ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి సభలను విజయవంత చేయాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ మరిపెడ మండల కన్వీనర్ బాణాల ఎల్లయ్య తెలిపారు. పట్టణ కమిటీ సమావేశం గంగుల వెంకటేష్ అధ్యక్షతన శుక్రవారం సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో బాణాల ఎల్లయ్య పాల్గొని మాట్లాడారు. ఏప్రిల్ 5న బాబు జగజీవన్ రావు జయంతి, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలను కెవిపిఎస్ ఆధ్వర్యంలో మరిపెడ మండలంలోని గ్రామ గ్రామాన నిర్వహించాలని మండల కమిటీ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కుల వివక్షత వ్యతిరేక పోరాట రూపాల పై కెవిపిఎస్ అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. మీ అందరికీ తెలుసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కల్పించిన మిర్యాలగూడ ప్రణయ్ హత్య కుల దృహంకార హత్యగా భావించి దోషులపై న్యాయస్థానం కఠిన చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. మతాలు వేరైనా కులాలు వేరైనా మనుషులంతా సమానంగానే ఉండాలని కెవిపిఎస్ భావిస్తుందని నాయకులు ప్రభుత్వానికి తెలిపారు.

# ఇతర రాష్ట్రాల నుండి నకిలీ సీడ్స్‌ను రాకుండా చూడాలి

అక్షర వేదం/జోగులాంబ గద్వాల్: రిపీట్ అఫెండర్స్ పై రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చెయ్యాలిరోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి , వాటి నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలిజిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డా.జితేందర్,ఐపీఎస్.,డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, తెలంగాణరాబోయే వర్ష కాలంలో ఇతర రాష్ట్రాల నుండి నకిలీ సీడ్స్ జిల్లా లోకి రాకుండా నియంత్రించాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు హై వే అథారిటీ , రవాణా శాఖ వారితో సమన్వయం చేసుకుంటూ ప్రివెంటివ్ చర్యలు చేపట్టాలని డా.జితేందర్,ఐపీఎస్.,డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, తెలంగాణ జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు.ధరూర్ పోలీస్ స్టేషన్ నూతన భవనం కు శంకుస్థాపన చేసిన అనంతరం జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హాల్ నందు డీజీపి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పోలీసు యంత్రాంగంపై సమీక్ష జరిగింది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ జిల్లాలో శాంతి భద్రతల నిర్వహణ, ప్రాధాన్యమైన కేసులు, మరియు నేరాల పరిశీలన, ప్రజలకు అందించిన సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ ప్రజెంటేషన్ లో జిల్లాలో ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలు, పోలీసు బలగాల ప్రదర్శించిన ప్రతిభలను ప్రస్తావించారు.డీజీపీ ప్రతి సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి ఐ) మరియు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డి ఎస్ పి) లతో ప్రత్యేకంగా చర్చించారు.ముఖ్యమైన కేసుల వివరాలు, వాటి పురోగతి.నేరాల నివారణకు చేపట్టిన చర్యలు.శాంతి భద్రతల పరిరక్షణలో ఎదురవుతున్న సవాళ్లు.ప్రజలతో పోలీసుల సంబంధాల మెరుగుదల.ప్రతి అధికారి నుండి స్థానిక స్థాయి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారాలకు మార్గదర్శకాలు అందించారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... రాబోయే వర్షాకాలంలో సరిహద్దు రాష్ట్రాల నుండి నకిలీ సీడ్స్ రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టి నియంత్రించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హై వే అథారిటీ, రవాణ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చోట తగిన ఏర్పాట్లు చేయించి రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కృషి చెయ్యాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఏదైనా నేరం జరిగాక చర్యలు తీసుకునే కంటే జరుగక ముందే ముందస్తు సమాచారం తో నేరాలను ప్రివెంటివ్ చెయ్యాలని, తరచు ప్రాపర్టీ నేరాలకు పాల్పడే వారిపై రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయలని అలాగే జిల్లా లో ఉన్న రౌడి షీటర్స్ పై నిరంతర నిఘా ఉండాలనీ అన్నారు. జిల్లా లో ప్రాపర్టీ నేరాలు జరగకుండా చూడటం తో పాటు జిల్లా కు చెందినా వారు ఇతర జిల్లాల్లో నేరాలు చెయ్యకుండా చూడాలని అన్నారు.ప్రజలతో నేరుగా సంబంధాలను మెరుగుపరచడం.పోలీసు అధికారులకు ప్రోత్సాహం అందిస్తూ,కఠిన పరిస్థితుల్లోనూ పట్టుదలగా పని చేయాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఏం.రమేష్ ,ఐపీఎస్.,మల్టీ జోన్-II ఐజి వి. సత్యనారాయణ,ఐపీఎస్, జోగుళాంబ జోన్-7 డి ఐ జి.ఎల్.ఏస్.చౌహాన్,ఐపీఎస్., జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్.,డి.ఎస్పి వై మొగులయ్య, సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, కార్యాలయ ఏ.ఓ .సతిష్ కుమార్, జిల్లా లోని సీఐ లు రవి బాబు , టంగుటూరి శ్రీను, టాటా బాబు, నాగేశ్వర్ రెడ్డి, అర్. ఐ లు, వెంకటేష్, హరీఫ్ , జిల్లా లోని అందరు ఎస్సై లు, పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

అక్షర వేదం/తాండూర్: మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ , సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకుపంపిణి కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొని లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రభుత్వ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్, చెక్కులు 63 అర్హులకు అందించారు. అనంతరం తాండూర్ మండలం లో ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు నమోదు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 06 గురికి చెక్కులను, అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సిఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పేదల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎమ్మార్వో ఇమ్రాన్ ఖాన్ సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఏకగ్రీవం



అక్షర వేదం/కాటారం:మండల కేంద్రంలో భూపాలపల్లి జిల్లా ధర్మ సమాజ్ పార్టీ ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ ఆధ్వర్యం లో నూతన కాటారం మండల కమిటీ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకొవడం జరిగింది.అధ్యక్షుడు కోరాళ్ళ శ్యామ్ఉపాధ్యక్షుడు ఖమ్మం పల్లి రమేష్ప్రధాన కార్యదర్శి పంగ మహేష్కోశాధికారి చిర్ర శ్రీకాంత్కార్యదర్శులు బొల్లి సురేష్,మంతెన రవీందర్, లింగాల రమేష్ లు పాల్గోన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



మంథని, ఏప్రిల్ 04 (అక్షర వేదం) : ఇటీవల అకాల మరణం చెందిన పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు అరిశనపెల్లి శ్రీనివాస్ కుటుంబానికి స్నేహితులు శుక్రవారం రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన అరిశనపెల్లి శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు కుటుంబానికి అండగా నిలవడానికి నగదు సేకరించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం సంతాప సభకు హాజరైన స్నేహితులు మాట్లాడుతూ అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పంచుకునే ఆప్తమిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా మిత్రునితో గడిపిన క్షణాలు, మాపై చూపించిన ఆదరాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఢిల్లీ(ఆర్కెస్ట్రా కళాకారుల బృందం) వారి ఆత్మీయ అభిమానంతో చేసిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ రామనవమి కోసం ఆర్టీసీ స్పెషల్ బస్సు



అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 4: శ్రీరామనవమి కళ్యాణోత్సం కోసం మంథని నుండి భద్రాచలం వరకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినట్లు మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి ఆదివారం కల్యాణోత్సవం తర్వాత సాయంత్రం 4 గంటలకు తిరిగి మంథని కి బయలుదేరుతుందని పేర్కొన్నారు.దీనికి ఫుల్ టికెట్ 450 రూపాయలు, హాఫ్ టికెట్ 225 రూపాయలు గా ఉంటుందని తెలియజేశారు.ఈ బస్సు ప్రయాణంలో మహిళలకు మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం వర్తిస్తుందని వారు తెలిపారు..

# మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 4:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకమని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూనిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకున్న దేశంలోనే మొదటి రాష్ట్రం మన తెలంగాణ అని తెలిపారు.గొప్ప మానవీయ పథకాన్ని ప్రారంభించి మంత్రులు,కార్పోరేషన్ చైర్మన్లు,జిల్లా కలెక్టర్లు తినే సన్నబియ్యం నిరుపేదలకు అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రం అంతటా ఏప్రిల్ 1 నుండి పిడిఎస్ లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమయ్యిందని తెలిపారు.గతంలో వినియోగదారుల ప్రాధాన్యత తక్కువ ఉన్న దొడ్డుబియ్యం పంపిణీ ఫలితంగా పునఃవిక్రయం మరియు మళ్లింపు చర్యలు జరిగేవని దాని వల్ల కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎక్కువగా సన్నబియ్యం ఇష్టపడుతారని, వినియోగం కూడా ఎక్కువగా ఉంటుంది.3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం దాదాపు రూ.2858 కోట్లు అవుతుందని తెలిసిన నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంలో రేషన్ డీలర్లు బాగస్వాములని,ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా సక్రమంగా పంపిణీ చేయాలని మీ సమస్యలను సానుకూలంగా పరిష్కారిస్తామని లబ్ధిదారులకు క్రమం తప్పకుండా సన్న బియ్యం ఇవ్వాలని సూచించారు. నిరుపేదలకు సన్నబియ్యం ఇచ్చేందుకు సన్నరకం ధాన్యానికి 2 వేల కోట్ల రూపాయలు బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచామని తెలిపారు.మంథని నియోజకవర్గంలో 41,045 మంది కార్డుదారులున్నారని ఈ పథకం అమలుతో 1,17,069 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు.రానున్న 15 రోజుల్లో ఇల్లు లేని నిరుపేదల జాభితా తయారు చేయాలని,అధికారులు అర్హులైన వారికి మంజూరు చేయాలని అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేయడానికి ఈ నెల 14 చివరి తేదీ అని తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ తదుపరి యూనిట్లు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుని ఆదాయ వనరులు సమకూర్చుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని అయి నప్పటికి ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,పౌర సరఫరాల అధికారి శ్రీనాద్,పౌర సరఫరాల డిఎం రాములు,మండల ప్రత్యేక అధికారి,డిఆర్డీఓ నరేష్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, కాటారం డివిజన్ మండలాల తహసీల్దార్లు,ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల జిల్లా బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్:** రాష్ట్ర పార్టీ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు ఏం పి డి.కె. అరుణమ్మ సూచన మేరకు జోగుళాంబ గద్వాల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు తపాల రామాంజనేయులు ఆధ్వర్యంలో లో జిల్లా బిజెపి కార్యాలయంలో డికె బంగ్లా లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్నాథ్ సారంగులు హాజరై మాట్లాడుతూ.పార్టీ సంస్థగత నిర్మాణం, పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని 6 నుంచి 14 వరకు కార్యక్రమల నిర్వహణ గురించి వివరించారు.6, 7 వ తారీకులలో ప్రతి ప్రతి ప్రాథమిక సభ్యునితో బూత్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించాలని 8,9 తేదీలలో మండల స్థాయి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించి. ముగ్గురు క్రియాశీల సభ్యులు వివిధ అంశాల పై మాట్లాడాలి.10,11,12 తేదీలలో గావ్ చలో – బస్తీ చలో కార్యక్రమం నిర్వహించి దేవాలయం, ఆసుపత్రి లేదా పాఠశాల దగ్గర స్వచ్ భారత్ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు.బూత్ కమిటీ సమావేశం ని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న వివిధ పథకాలనీ వివరించాలని పార్టీ ని బలోపేతం చేసి వచ్చే ఎన్నికలకు సిద్ధం కావాలని దిశా నిర్దేశం చేశారు..భోజన విరామం తర్వాత అటల్ బిహారి వాజపేయి శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని అటల్ జి జీవిత చరిత్ర ఫోటో ఎగ్జిబిషన్ ని ప్రారంభించారుమాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు డికె. స్నిగ్ధా రెడ్డి, రవి కుమార్ ఎక్బోటే,రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యులు అక్కల రమాదేవి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టును బెదిరించిన ఉప్పల్ బిఆర్ఎస్ నాయకుడుపై కేసు నమోదు


FIRST INFORMATION REPORT

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, ఉప్పల్, మార్చి 04:** "వాయిస్ టుడే ప్రతినిధి, ఉప్పల్ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్" శ్రీశైలంను బెదిరించిన బిఆర్ఎస్ నాయకుడు మేకల మధుసూదన్ రెడ్డి పై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటన వివరాల ప్రకారం ఉప్పల్ కు చెందిన బి ఆర్ఎస్ నాయకుడు ఉప్పల్ హెచ్ఎండి లేఔట్ లోని పార్కులు, ఇతర అతర ప్రభుత్వ స్థలాలను అక్రమంగా కబ్జా చేసుకుని అద్దెలకిస్తున్నారనే విషయాన్ని గమనించిన జిహెచ్ఎంసి అధికారులు అట్టి నిర్మాణాలను తొలగించారు. ఈ విషయంపై అన్ని దినపత్రికలో వార్తలు వచ్చాయి. వాయిస్ టుడే దినపత్రికలో కూడా వార్తలు వచ్చాయి. ఉప్పల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో "వాయిస్ టుడే రిపోర్టర్ శ్రీశైలం పై" గత నెల 7న దాడికి ప్రయత్నం చేయడంతో, బాధిత జర్నలిస్ట్ ఉప్పల్ పోలీస్ స్టేషన్లో అదే రోజు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి నేతృత్వంలో విచారణ జరిపి ఉప్పల్ ఎస్సై కోటేశ్వరరావు, నిందితుడు మేకల మధూసూదన్ రెడ్డి పై ఎఫ్ఐఆర్ నె.392/2025 సెక్షన్ 351(2)బిఎన్ఎస్ ప్రకారం ఈ నెల 1న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సమస్య పరిష్కరించాలి



**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 4:** శుక్రవారం మంథని ఆర్టీసీ డిపో గేటు ముందు ఎస్ డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డియం కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ ఆర్టీసీలో రిటైర్డ్ అయిన కార్మికులు దాదాపు 24వేల మంది ఉన్నారని వీరి సమస్యలను పరిష్కరించడంలో ఆర్టిసి యజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని అన్నారు.రిటైర్డ్ అయిన కార్మికులకు హైయ్యర్ పెన్షన్ అమలు చేయాలని 2017 ఒప్పందం ప్రకారం ఏరియర్స్ చెల్లించాలని రిటైర్డ్ అయిన కార్మికులకు సూపర్ లగ్జరీ బస్సులో భార్యా,భర్తలకు ఉచిత ప్రయాణం అవకాశం కల్పించాలని ఇంకా అనేక రకాల సమస్యలు ఉన్నాయని వీటన్నింటిని ఆర్టీసీ యజమాన్యంతో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆర్ల సందీప్,వేల్పుల సురేష్,ఆర్టీసీ ఎస్ డబ్ల్యుఎస్ మంథని డిపో అధ్యక్షులు పల్లెర్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

# సీతాఫల్ మండిలో జరిగే ప్లీనరీ సమావేశంలో ఉద్యమకారులందరు పాల్గొనాలి



**అక్షర వేదం/మంథని ఏప్రిల్ 4:** మంథని లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఆనంతరం సాంబయ్య మాట్లాడుతూ సికింద్రాబాద్ సీతాఫల్ మండి లో ఈ నెల 21న జరిగే ప్లీనరీ సమావేశానికి రాష్ట్ర కమిటి పిలుపు నివ్వడం జరిగిందని, మంథని మండల ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశానికి హాజరై తమ యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్,డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి,మండల ఉపాధ్యక్షులు కండల సమ్మయ్య,మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, మంథని మండల మహిళ అధ్యక్షురాలు మబ్బు ఓదమ్మ,రాష్ట్ర మహిళా కార్యదర్శిలు ముస్కె ఈశ్వరమ్మ,అక్కపాక లక్ష్మి, తెలంగాణ ఉద్యమకారులు మంథని సంపత్,పల్లె రాజయ్య,తాటి బుచ్చయ్య గౌడ్,ముసుకుల ప్రభాకర్ రెడ్డి,మిర్యాల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఆస్తి పన్ను చెల్లింపులపై 5% రాయితీ




**అక్షర వేదం /మేడ్చల్ మల్కాజ్గిరి,మేడిపల్లి, బోడుప్పల్, ఏప్రిల్ 04:** కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉత్తర్వుల అనుసారం 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను చెల్లింపులపై 5% రాయితీని ప్రకటించడం జరిగినది.ఈ రాయితీని పొందడానికి, పౌరులు తప్పనిసరిగా 2025–26 ఆర్థిక సంవత్సరానికి వారి ఆస్తి పన్నులను మరియు బకాయిలను పూర్తిగా గడువు 30 ఏప్రిల్ 2025 వరకు లేదా అంతకు ముందు చెల్లింపు చేసిన వారికి మాత్రమే వర్తించునని తెలిపారు.ఈ సందర్భముగా కమీషనర్ ఎ. శైలజ మాట్లాడుతూ ఈ 5% రాయితీ ముఖ్య ఉద్దేశ్యం ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించడాన్ని ప్రోత్సహించడం యజమాను దారుల పై ఆర్థిక భారాన్ని తగ్గించడము అని తెలిపారు. అదే విధముగాయజమాను దారులు తమ ఆస్తి పన్నులను ఆన్‌లైన్ లింక్ https://cdma.cgg.gov.in/cdma_arbs/CDMA_PG/PTMenu ద్వారా గాని లేదా సంబంధిత బిల్ కలెక్టర్ కు గాని, మునిసిపల్ పౌర సేవా కేంద్రం ద్వారా చెల్లించడం ద్వారా రాయితీని పొందవచ్చు అని తెలిపారు. మరింత సమాచారం కోసం యజమాను దారులు రెవెన్యూ విభాగములో గాని, పౌర సేవా కేంద్రమును సంప్రదించవచ్చు.ఈ రాయితీని సద్వినియోగం చేసుకుని, ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# ఆస్తిపన్నులో ఐదు శాతం రాయితీ సద్వినియోగపరచుకోండి: కమీషనర్ అరుణశ్రీ



**అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 04:** రామగుండం కార్పొరేషన్ పరిధిలో గృహ వినియోగదారులు, వ్యాపారులు ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను ఏప్రిల్ 30 లోపు చెల్లించేవారికి ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద 5 శాతం రాయితీ ప్రకటిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ప్రకటనకు అద్భుత స్పందన లభించింది. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని లక్ష్మీ నగర్ లో ఐదు అస్సెస్ మెంట్ లకు సంబందించి 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ 74వేల 400 చెల్లించాల్సి ఉండగా ఐదు శాతం రాయితీ రూ 3700మినహాయించగా రూ 70,295 చెల్లించారు. అలాగే మరో వ్యాపార సంస్థ నిర్వాహకులు రూ 97,850 చెల్లించాల్సి ఉండగా ఐదు శాతం రాయితీ రూ 4893 పొందారు. రూ 92, 957 చెల్లించారు. శుక్రవారం అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ అరుణ శ్రీ వారిని అభినందించారు. పన్ను చెల్లింపుదారులు ఐదు శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, శంకర్ రావు, ఖాజా తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇంటి నమూనా పనులను ప్రారంభించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప



**అక్షర వేదం/గద్వాల ఐజ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి మండలానికి ఒక నమూనా ఇంటి నిర్మాణాన్ని చేపట్టనుంది ఈ సందర్భంగా ఐజ పట్టణంలోఎమ్మార్వో ఆఫీస్ ఆవరణంలో ఇందిరమ్మ ఇంటి మోడల్ నిర్మాణాన్ని ఉదయం అధికారుల సమక్షంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డింగి దొడ్డి దొడ్డప్ప భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ నరేందర్, హౌసింగ్ పీడీ కాశపతి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్ శ్రీధర్ ,మాజీ కౌన్సిలర్లు గిత్తల దేవరాజు ,రాజు నారాయణ బీసీ నాయకులు బసవరాజు, అధికార ప్రతినిధి మైనర్ బాబు, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సర్వే సత్యనారాయణ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ రాపోలు రాములు



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, బోడుప్పల్, ఏప్రిల్ 04:** మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు మరియు ఫెడరేషన్ బృందం సభ్యులందరు కలిసి వారి ఇంటి వద్ద కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు అబ్రహం లింకన్,ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి ,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు పరామర్శలు



**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 4:** మంథని పట్టణనికి చెందిన తాటికొండ కిష్టస్వామి,తాటి శ్రీనివాస్ లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి వారి కుటుంబ సభ్యులను శుక్రవారం రోజున పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ హెడ్ మాస్టర్‌ను సన్మానించిన ప్రధానోపాధ్యాయుడు ప్రతాపగిరి శ్రీనివాస్



**భీమారం, ఏప్రిల్ 04 (అక్షర వేదం) :** కమలాపూర్ ప్రధానోపాధ్యాయులు(బాయ్స్) గేజిటెడ్ మీస రాజమల్లయ్య రిటైర్మెంట్ ఫంక్షన్ సందర్భంగా స్నేహితులు, శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. రాజమల్లయ్య 30 సంవత్సరాలపై బడి గెజిటెడ్ ప్రాధనోపాధ్యాయులుగా, డిసిఇబి సెక్రటరీగా విద్యా శాఖలో వివిధ స్థాయిలలో ఎంతో నిబద్ధతతో పని చేసి రిటైర్డ్ అయిన సందర్భంగా ఎంపియుపి ఎస్. పంగిడి పల్లి ప్రధానోపాధ్యాయులు ప్రతాపగిరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎ.రాజేందర్ రెడ్డి, వి.వెంకట్ రాజం ఘనంగా సన్మానించారు.

# కోదండ రామాలయం ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా గట్ల రమేష్..!



**అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 04:** గోదావరిఖనిలోని శ్రీ కోదండ రామాలయం ఉత్సవ కమిటీని శుక్రవారం దేవదాయ శాఖ కమిషనర్ ప్రభుత్వం నియమించిన కమిటీని ప్రకటించారు. ఈ మేరకు ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సీనియర్ నాయకులు గట్ల రమేష్ ను నియమించారు. అలాగే కమిటీ సభ్యులుగా ఒజ్జ వెంకటేశ్వర్లు శర్మ, దశరథం, ప్రవీణ్, వనజారాణి, మారంగుల విష్ణు ప్రియ, ప్రముఖ వ్యాపారి నలుమాసు సత్తయ్య లను నియమించారు. రేపు జరగబోయే రాములోరి కళ్యాణం శ్రీ రామనవమి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని మా కమిటీ ని నియమించేందుకు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తదితరులకు గట్ల రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ నాయకులు బొంతల రాజేష్, కాల్వ లింగస్వామి, కొలిపాక సుజాత, మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్, బొమ్మక రాజేష్, ముస్తఫా నాయకులు నూతన కమిటీని అభినందించారు.

# చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**అక్షర వేదం/పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి బస్టాండ్ కి వచ్చే ప్రయాణికులకు త్రాగు నీటి విషయంలో ఇబ్బందులు కాకుండా ప్రభుత్వ ఐ.టి.ఐ పెద్దపల్లి వాకార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని స్థానిక బస్టాండ్ అధికారులతో, వాకార్స్ సభ్యులతో స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్,బస్టాండ్ అధికారులు,వాకార్స్ సభ్యులు,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.





## సి.హెచ్.పి,బేస్ వర్క్ షాప్ ఉద్యోగులను అభినందించిన ఆర్.జి-3 జి.యం

**అక్షర వేదం/రామగిరి:** ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టి కృషితోనే సాధించామని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన సందర్భంగా శుక్రవారం ఓ.సి.పి-1 ఉపరితల గనిలోని సి.హెచ్.పి,బేస్ వర్క్ షాప్ లలో ఏర్పాటు చేసిన అభినందన సభకు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 62.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 104 శాతంతో 65.11 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడమే కాకుండా,77.53 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసినందుకు,అలాగే ఒకే రోజు సుమారు 31 వేల టన్నుల బొగ్గును రవాణాచేసి రికార్డు సృష్టించినందుకు గాను సి.హెచ్.పి. అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా బొగ్గు రవాణా చేయడంలో సి.హెచ్.పి,ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని అన్నారు.తదుపరి బేస్ వర్క్ షాప్ లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో మాట్లాడుతూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో భాగంగా ఎప్పటికప్పుడూ భారీ యంత్రాలను మరమ్మతులు చేసి,అందుబాటులో ఉంచేందుకు కృషి చేసిన బేస్ వర్క్ షాప్ ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు.బొగ్గు ఉత్పత్తి చేయడంలో భారీ యంత్రాల వినియోగం,వాటిని మరమ్మతులు చేసి, అందుబాటులో ఉంచడం చాలా ముఖ్యమని ఉద్యోగులందరూ భవిష్యత్తులో ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సమిష్టి కృషితో,భద్రతతో సాధిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని,అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి,రవాణా లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి,కోట రవీందర్ రెడ్డి,డిజియం కాశీ విశ్వేశ్వర రావు,అధికారులు జి.వి.సత్య నారాయణ,నజీర్ అహ్మద్,పిట్ సెక్రటరీలు జి.శ్రీనివాస్,కిషన్ నాయక్,పూర్ణాకర్, జె.దామోదర్ రావు,ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోలీస్ పెట్రోల్ బంక్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ శంకుస్థాపన.....

**- జిల్లా పోలీసు సాయుధ దళ కార్యాలయ ప్రారంభం - పాల్గొన్న డీజీపీ జితేందర్ , వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**అక్షర వేదం/ వనపర్తి:** వనపర్తి పట్టణ శివారు రాజపేట వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ పంప్ నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపీఎస్ పాటు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా డిజిపి కి ఎమ్మెల్యే శాలువాలతో పుష్పగుచ్ఛంతో సన్మానించి సాదరంగా ఆహ్వానించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోరాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు బాధితులకు సత్వర న్యాయం అందించడానికి పోలీసులు ఎల్లవేళలా ఉండి సేవలు అందించా లని సూచించారుకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, జూపల్లి కృష్ణారావు , రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే, జి,మధుసూదన్ రెడ్డి తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, ఇజీ రమేష్ రెడ్డి ఐపీఎస్ మల్టీ జోన్- ఐజి సత్యనారాయణ ఐపీఎస్ జోగులాంబ జోన్ -7 డిఐజి ఎల్ ఎస్ ,చౌహాన్ ఐపీఎస్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్, పాల్గొన్నారు



# బీసీ కుల మహా గర్జన విజయవంతం

- కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి
- బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి



**అక్షర వేదం/హైదరాబాద్:** బీసీ రిజర్వేషన్లు కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన బీసీల మహా గర్జన విజయవంతం కావడం సంతోషంగా ఉందని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. ఈ మహా గర్జనను చూసైనా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జేఏసీ కార్యాలయం నుండి గణేష్ చారి పత్రిక ప్రకటన విడుదల చేశారు. స్వాతంత్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని దీనికి పాలకులే కారణమన్నారు. ప్రభుత్వాలు మారుతున్న బీసీల స్థితిగతులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కొత్త కొత్త పథకాలు తీసుకవస్తున్న బీసీల కులవృత్తులు కనుమరుగవుతుంటే ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని విమర్శించారు. దేశంలో 90 శాతానికి పైగా ఉన్న బీసీ జనాభాకు తగినట్టుగా బడ్జెట్, రిజర్వేషన్లు లేకపోవడమే వెనుకబాటు తనానికి కారణమన్నారు. బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ రాష్ట్రం ముందుకు వచ్చి చట్టసభలో బిసి బిల్లును పాస్ చేసి కేంద్రానికి పంపడం సంతోషకరమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో బిసి బిల్లును ప్రవేశపెట్టి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన తప్పదని హెచ్చరించారు.ఈ మహాగర్జనతో తెలంగాణ రాష్ట్రం నుండి ముఖ్య మంత్రి మంత్రులు తో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన ఎంపీలు బీసీలు పెద్ద ఎత్తున తరలి రావడం బిసి వాదానికి బలం చేకూరిందని, మాహా గర్జనకు వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రమ దోపిడీ, సామాజిక అణచివేత, వివక్షల అంతంకై పోరాడుదాం

- సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ను జయప్రదం చేద్దాం
- సామాజిక ఉద్యమాలకు విరాళాలిచ్చి అండగా నిలుద్దాం



**అక్షర వేదం/పెద్దపల్లి:** సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రమ దోపిడి,సామాజిక అణచివేత, వివక్షల అంతం పోరాడుదాం. సామాజిక న్యాయ సాధన క్యాంపియన్ జయప్రదం చేద్దాం,సామాజిక ఉద్యమాలకు విరాలిచ్చి అండగా నిలుద్దాం అనే కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్ మాట్లాడుతూ..ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ మన దేశంలోనే ఉన్నది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని,మనిషిలాగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ కొనసాగడం అమానుషం. కులం, మతం, ప్రాంతం, లింగ వేదం లాంటి సామాజిక రుగ్మతలు మన దేశంలో ప్రజల్ని, కార్మికవర్గాన్ని ఐక్యం కానివ్వకుండా దారికడ్డంగా, ముళ్ళ కంచెలా వున్నాయి. దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసం పాలక వర్గాలు కార్మికవర్గంలో సున్నితమైన ఈ అంశాలను ముందుకు తెస్తున్నారు. దాంతో కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసి దోపిడీ వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నాయి.సమాజంలో అన్నిరకాల దోపిడీ, అణచివేత,వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి,పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో సిఐటియు తన ఆవిర్భావం నుంచి పని చేస్తున్నది.సామాజిక అణచివేత,వివక్ష, దోపిడీలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలతో శ్రామికవర్గ ఐక్యత కోసం కృషి చేస్తున్నదనీ అన్నారు.అందులో భాగంగా 2025 ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 14 వరకు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ నిర్వహించాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఈ క్యాంపెయిన్లో సిఐటియు అనుబంధ సంఘాలన్నీ భాగస్వాములు కావాలని, రాష్ట్ర కార్మికవర్గంలో సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ను విజయవంతం చేయాలని సిఐటియు పిలుపునిస్తున్నది.ఏప్రిల్ 6న కార్మికోద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కా? బిటి రణదివే వర్ధంతి, ఏప్రిల్ 10న శ్రామిక మహిళా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన ఉద్యమనేత కాఎం విమల రణదివే జయంతి, ఏప్రిల్ 11న భారతీయ సామాజిక సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత, సామాజికోద్యమకారుడు డా? బి.ఆర్. అంబేద్కర్ జయంతులు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ సందర్భంగా మండల కేంద్రాల్లో "సమకాలీన పరిస్థితుల్లో భారత రాజ్యాంగం అంబేద్కర్ కార్మికవర్గ కర్తవ్యం" అనే అంశంపై సదస్సులు, సెమినార్లు నిర్వహించాలి. 2025 ఏప్రిల్ 12న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే "రాష్ట్ర సెమినార్"ను జయప్రదం చేయాలి. సామాజిక న్యాయ సాధన యాత్ర పేరుతో ఏప్రిల్ 13న జిల్లాలో 15 కిలో మీటర్ల బైక్ ర్యాలీలు నిర్వహించాలి. ఏప్రిల్ 8, 9,10 తేదీల్లో సిఐటియు అనుబంధ యూనియన్లన్నీ కార్మికుల నుండి భారీగా సామాజిక సంఘీభావ నిధిని వసూలు చేయాలి. ఏప్రిల్ 14న సిబటియు అన్ని అనుబంధ యూనియన్లు డా? బి.ఆర్. అంబేద్కర్ జయంతిని జరపాలని సిఐటియు కోరుతున్నది.కావున సామాజిక న్యాయ సాధన క్యాంపియన్ జయప్రద చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బొంకూరి సాగర్, నవీన్, సుద్దాల సతీష్, అంబాల చిన్న,బొంకూరు శంకర్,కుక్క అన్వేష్,సలిగంటి రాజేందర్,ఆరేపల్లి నాగేందర్,సలిగంటి రాజేష్, నాయకులు పాల్గొన్నారు.

## ఐటిఐ ప్రాంగణంలో ఏటీసీ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



**అక్షర వేదం/పెద్దపల్లి:** పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..6 ట్రేడ్ లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి ( అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణం, పరికరాల అమరిక పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఐటీఐ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,ఐటిఐ వైస్ ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ ప్రెస్ క్లబ్ డైరీ 2025 ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**అక్షర వేదం/హైదరాబాద్:** ప్రెస్ క్లబ్ హైదరాబాద్ 2025 సంవత్సరపు నూతన డైరీ ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన క్యాంప్ కార్యాలయం లోశుక్రవారం నాడు విడుదల చేశారు.ప్రెస్ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షులు ఎల్.వేణుగోపాలనాయుడు, ప్రధాన కార్యదర్శిఆర్.రవికాంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు కె.శ్రీకాంత్రావు,సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్,కార్యవర్గ సభ్యులు బ్రహ్మండభేరి గోపరాజు,పి.బాపురావు,టి.శ్రీనివాస్ తదితరులు డైరీ ఆవిష్కరణలో పాల్గొన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాగ్రెస్ ప్రభుత్వమే జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తుందని భట్టి తెలిపారు.ప్రెస్ క్లబ్ కు స్థలాన్ని కేటాయించాలని అధ్యక్ష ,ప్రధానకార్యదర్శులు,పాలకమండలి ఉపముఖ్యమంత్రి ని కోరారు. ప్రభుత్వంనుంచి ప్రెస్ క్లబ్ కు ముఖ్యంగా జర్నలిస్టులకు పూర్తి సహాయసహకారాలు అందిస్తామని భట్టి హామీనిచ్చారు.సామాజిగూడా లోని ప్రెస్ క్లబ్కు ప్రస్తుత స్థలం కేటాయింపు కోసం ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ పాలకమండలి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు పూల మొక్కను బహూకరించి శాలువాతో సత్కరించారు.

# అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**అక్షర వేదం/పెద్దపల్లి:** ట్విన్స్ డెలివరి ఆపరేషన్ వంటి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గల మాతా శిశు సంరక్షణ కేంద్రం(ఎం సి హెచ్) లో వరుసగా అరుదైన శస్త్ర చికిత్సలు కొనసాగుతున్నాయని, రెండు రోజుల క్రితం క్రిటికల్ కేర్ ఆపరేషన్ చేయగా,తాజాగా గురువారం రాత్రి మరో ట్విన్స్ డెలివరీ ఆపరేషన్ ను వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు. పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన అరికిళ్ల మేఘన గర్భిణిగా ఎం సి హెచ్ లో ఆరోగ్య పరీక్షలు పూర్తి చేసుకుని మొదటి కాన్పు కోసం బుధవారం పెద్దపల్లి ఎంసిహెచ్ లో చేరిందని, గర్భంలో ట్విన్స్ ఉండటంతో వైద్యులు పాపల ఊపిరితిత్తుల పరిణతి కోసం చికిత్సను అందించారు. గురువారం సాయంత్రం నుంచి మేఘనకు పెయిన్స్ రావడంతో అప్రమత్తమైన వైద్య బృందం ఆమె డెలివరీ కోసం ఏర్పాట్లు చేశారు.గర్భంలో ట్విన్స్ ఉండటంతో రక్తస్రావం ఎక్కువ జరిగే అవకాశం ఉండటంతో ప్రత్యేక జాగ్రత్తలతో ఆమెకు ప్రసవం చేశారు. దీంతో మేఘనకు సుఖ ప్రసవం జరిగి ఒక మగ పాప ,ఆడ పాప కు జన్మనిచ్చింది. చిన్నారులకు పిల్లల డాక్టర్ వైద్య పరీక్షలు నిర్వహించి తల్లి ఒడిలోకి చేర్చారు.ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రిటికల్ కేర్ వైద్య సేవలు అందించిన వైద్యులు డా. ప్రియాంక,డా.కృష్ణవేణి,డా. సంధ్య లను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డి సి హెచ్ ఎస్ కొండ శ్రీధర్ లు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ప్రజలు హై రిస్క్ క్రిటికల్ సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని డిసిహెచ్ఎస్ శ్రీధర్ కోరారు. జిల్లా ఆసుపత్రిలో,ఎం సి హెచ్ లో ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు.ప్రతి గర్భిణీకి 2డి ఈకో తో పాటుగా ప్రతి ఆర్గాన్ ని పరీక్షించే టిఫా స్కాన్లను అందుబాటులో కి తీసుకు వచ్చామని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# పేదలకు పట్టెడన్నం పెట్టడమే కాంగ్రెస్ లక్ష్యం...

- తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం:పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**అక్షర వేదం/ పెద్దపెల్లి:** రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నుండి అమలు చేస్తున్న సన్నబియ్యం పథకంలో భాగంగా పెద్దపల్లి మండలం పాలితం, కాసులపల్లి, అప్పన్నపేట, అందుగులపల్లి, రాఘవపూర్, రంగాపూర్, గౌరెడ్డిపేట, గుర్రాంపల్లి గ్రామాల్లో శుక్రవారం రోజున పర్యటించి ఆయా గ్రామాల్లో రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు ..ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...పేదల ఆకలి గోస తీర్చేందుకు దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చౌక ధరల దుకాణలలో సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేస్థామని తెలిపారు. రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్ల కార్డుదారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. రేషన్ దుకాణాల ద్వారా ఇక నుంచి మేలురకం సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. దీనికీ అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని ఉగాది పండుగ నుంచి పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నారని అన్నారు. గతంలో ప్రజలకు రేషన్ ద్వారా దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా చేశారని, దీని వల్ల చాలా వరకు రీసైక్లింగ్ జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే సంవత్సరానికి రూ. 2 వేల 700 కోట్లు భరిస్తూ పేదల కోసం సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి ప్రజాపాలన చూసి ఓర్వలేక కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎద్దేవా చేశారు.తహసీల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ఉంది కాబట్టే స్వేచ్ఛగా బతకగులుగుతున్నాం...

- జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్
- చెంచల్ చెరువుపల్లిలో రాజ్యాంగాన్ని చేతబూని పాదయాత్రలో పాల్గొన్న మంత్రి






**సిద్దిపేట, ఏప్రిల్ 04 (అక్షర వేదం) :** కోహెడ్ మండలం సీసీ పల్లిలో జై బాబు, జై భీమ్, జై సంవిందాన్ ఏఐసీసీ పిలుపులో భాగంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అన్ని మండలాల్లో తిరిగే ప్రక్రియలో భాగంగా సీసీ పల్లికి రావడం మంత్రి పొన్నం ప్రభాకర్ విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనం ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛగా , వాక్ స్వాతంత్రంను ప్రజాస్వామిక హక్కులో రాజ్యాంగం ఉంది కాబట్టే స్వేచ్ఛగా బతకగులుగుతున్నం అన్నారు. స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మా గాంధీని, పేద ప్రజలకు అండగా ఉండే రాజ్యాంగం రాసిన అంబేద్కర్ గారిని మార్చేసి ప్రజాస్వామ్యం లేదు నియంతృత్వంగా గత 10 సంవత్సరాలుగా బీజేపీ పాలిస్తుందన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. మనకు ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనే అవకాశం లేదు, రాజ్యాంగాన్ని రచించిన నాడు దానిని ఇన్ని సంవత్సరాలు గా అనేక విధాలుగా అనుభవిస్తున్నాం అన్నారు. రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడినప్పుడు దేశంలోని ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత రాజ్యాంగ పోరాటంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం మళ్ళీ వచ్చిందన్నారు. ప్రతి వ్యక్తి రాజ్యాంగ పరిరక్షణకు ముందుకు రావాలన్నారు. రాజ్యాంగం అంటే మనకు కనబడకుండానే మన హక్కులకు రక్షణ కల్పిస్తున్న పుస్తకం అన్నారు. రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ ,బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధిలకు అవమనపరిస్తు పాలకులు విభజించు పాలించు అని మతపరమైన అంశాలకే పరిమితం అవుతున్నారన్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించండి, రాజ్యాంగాన్ని కాపాడండి అని ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మనమంతా తెలంగాణ బిడ్డలుగా భారతదేశ పౌరులుగా స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన వారిని స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాంగాన్ని కాపడతమని ప్రతిజ్ఞ చేస్తూ ముందుకు పోవాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు చెప్తూనే ముందుకు పోవాలన్నారు. ఎస్సి వర్గీకరణ ,బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచింది , హుస్నాబాద్ అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ పోవాలన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 కి గ్యాస్, సన్న వడ్ల కు బోనస్, రెండు లక్షల రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. 69 వేల ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిందన్నారు. వేసవి కాలంలో తాగు నీరు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజకవర్గంలో అన్ని అంశాలు ప్రజలకు చెప్తూ యాత్ర ముందుకు పోవాలన్నారు. ఉదయం నుండి మధ్యహ్నం వరకు రెండు గ్రామాలు చొప్పున ముందుకు పోవాలన్నారు. మండల స్థాయి నాయకులు ఈ వారం పది రోజులు కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ప్రతి ఒక్కరూ వారికి స్వాగతం పలుకుతూ కార్యక్రమాలు చేయాలన్నారు. రాజ్యాంగాన్ని రక్షించడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి మనం పోరాడుతున్నామని ముందుకు పోవాలన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధి రాజ్యాంగం పుస్తకం మాత్రమే ఉంటుందన్నారు. రాజ్యాంగం మన భవిష్యత్ అంటూ చెప్తూ ముందుకు పోవాలన్నారు. గ్రామాల్లో నాయకత్వం కదలాలి మండల స్థాయి నాయకత్వానికి స్వాగతం పలికి పాల్గొనాలన్నారు.

## నిరుద్యోగి న్యూస్ ఛానెల్ 2వ వార్షికోత్సవ వేడుకలు



**అక్షర వేదం/రామగుండం, ఏప్రిల్ 04:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రారంభించబడి ఈ ప్రాంత, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నిరంతరం నిర్భయంగా వార్తలను ప్రజల మధ్యకి తీసుకొచ్చిన నిరుద్యోగి న్యూస్ ఛానల్ రెండవ వార్షికోత్సవ వేడుకలను రామగుండం 33 వ డివిజన్లో స్థానిక ప్రజా నాయకులు ఆర్ఎంపీ డాక్టర్ ఆరెపల్లి యుగేందర్, నిరుద్యోగ న్యూస్ ఎండీ రామ్ అశోక్ ల ఆధ్వర్యంలో రెండవ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా స్థానిక మహిళలు, నిరుద్యోగి న్యూస్ అభిమానుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ ఈ ఛానల్ దిన దిన అభివృద్ధి చెందుతూ సమాజానికి, ఈ ప్రాంత సమస్యల పైన పోరాటం చేస్తూ మంచి వార్తలతో ప్రజలకు మన్నన పొందాలని తెలిపారు.

# పేద ప్రజల ఆత్మగౌరవ ప్రతీక సన్న బియ్యం పథకం

**అక్షర వేదం/హనుమకొండ, ఏప్రిల్ 4:** దేశంలో ఎక్కడా లేనివిధంగా, తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం ప్రారంభించి, పేదవారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వరంగల్ జిల్లా యూత్ నాయకులు బిర్రు రాజు అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఆదేశం మేరకు శుక్రవారం వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణి ని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వర్ధన్నపేట స్పెషల్ ఆఫీసర్ డి డబ్ల్యు ఓ రాజమణి, నల్లబెల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న, ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, కుల్ల యాకాంతం పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రము చేయని, ఒక గొప్ప మహత్తర కార్యక్రమాన్ని పేదల కొరకు తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది నిరుపేదలు మూడు పూటలా కడుపునిండా పట్టేడన్నం రేషన్ షాపల ద్వారా అందివ్వాలనే లక్ష్యంతో ప్రారంభించారన్నారు. అదేవిధంగా సన్న బియ్యం పంపిణి కార్యక్రమం లో వరంగల్ జిల్లా యూత్ నాయకులు బిర్రు రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల కొరకు నిరంతరం కృషి చేసేదే కాంగ్రెస్ పార్టీ, అభివృద్ధి లో అన్ని రంగాల్లో దుసుకెళ్తున్న తెలంగాణ రాష్ట్రం. పేద ప్రజల ఆత్మగౌరవం కొరకు ఏ కార్యక్రమమైన చేయడం కొరకు ప్రభుత్వం ఏ విషయంలోనూ వెనుకడబోదన్నారు. ఈ కార్యక్రమం లో నల్లబెల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్, ఇందిరమ్మా ఇండ్ల కమిటి సభ్యులు బిర్రు యాకయ్య, బిర్రు చంద్రయ్య, పురుగుజ కవిత, సోమల కుమార్, నల్లబెల్లి గ్రామ పార్టీ సీనియర్ నాయకులు జక్కి గోపాల్ ,గిరగోని యాదగిరి, సంపత్ రావు పోల్సాని దేవేందర్ చిన్నబోయిన వెంకన్న బిర్రు చందర్ గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష..



**అక్షర వేదం/ధర్మారం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున ధర్మారం మండలంలోని కటికెనపెల్లి, మేడారం రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ...గత 10 సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలకుల అరాచక పరిపాలనకు చరమ గీతం పడే విధంగా రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని,రాష్ట్ర ప్రజల ఆశాలు ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనను కొనసాగించడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ బియ్యమైతే తింటున్నారో రాష్ట్ర ప్రజానీకం కూడా అదే బియ్యం తినాలన్న సంకల్పం తో ఒక్కో రేషన్ కార్డు పైన ఎంత మంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యాన్ని అందించడం జరుగుతుందని,ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి కి,రాష్ట్ర ప్రభుత్వనికి ధన్యవాదాలు తెలిస్తున్నామని,రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్,500 గ్యాస్ సిలిండర్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని,గత ప్రభుత్వంలో పాలకులు ప్రజలకు సన్నబియ్యం అందించాలన్న ప్రయత్నం కూడా చేయలేదని,మన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని,బట్టి విక్రమార్కకి ధర్మారం మండలం పర్యటనలో కూడా సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు మేడారం గ్రామంలో ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగిందనీ,మేడారం గ్రామ అభివృద్ధికి నా శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం..

- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**అక్షర వేదం/కాటారం, ఏప్రిల్ 04 (అక్షర వేదం) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కొండపర్తి పద్మకు సన్నబియ్యం అందించి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకున్న దేశంలోనే మొదటి రాష్ట్రం మన తెలంగాణ అని తెలిపారు. గొప్ప మానవీయ పథకాన్ని ప్రారంభించి మంత్రులు, కార్పోరేషన్ చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు తినే సన్నబియ్యం నిరుపేదలకు అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రం అంతటా ఏప్రిల్ 1 నుండి పిడిఎస్ లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమయ్యిందని తెలిపారు. గతంలో వినియోగదారుల ప్రాధాన్యత తక్కువ ఉన్న దొడ్డుబియ్యం పంపిణీ ఫలితంగా పునః విక్రయం, మళ్లింపు చర్యలు జరిగేవని దాని వల్ల కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎక్కువగా సన్నబియ్యం ఇష్టపడుతారని, వినియోగం కూడా ఎక్కువగా ఉంటుంది కాబట్టి సన్నబియ్యం వినియోగాన్ని పెంచడానికి, దొడ్డు బియ్యం రీ సైక్లింగ్ ను అరికట్టడానికి చౌక దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం దాదాపు రూ.2858 కోట్లు అవుతుందని అయినా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంలో రేషన్ డీలర్లు బాగస్వాములని, ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా సక్రమంగా పంపిణీ చేయాలని, మీ సమస్యలను సానుకూలంగా పరిష్కారిస్తామని, లబ్ధిదారులకు క్రమం తప్పకుండా సన్న బియ్యం ఇవ్వాలని సూచించారు. నిరుపేదలకు సన్నబియ్యం ఇచ్చేందుకు సన్నరకం ధాన్యానికి రూ.2 వేల కోట్ల రూపాయలు బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. ప్రతి వ్యక్తికి 6 కిలోలు చొప్పున పంపిణీ చేస్తున్నామని నలుగురున్న కుటుంబానికి నెలకు దాదాపు 1400 రూపాయలు ఆదా జరుగుతున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో 41,045 మంది కార్డుదారులున్నారని ఈ పథకం అమలుతో 1,17,069 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రానున్న 15 రోజుల్లో ఇల్లు లేని నిరుపేదల జాభితా తయారు చేయాలని, అధికారులు అర్హులైన వారికి మంజూరు చేయాలని అన్నారు. నిలువ నీడలేని నిరుపేదలనే ఎంపిక చేయాలని, ఎలాంటి పైరవీలకు తావులేకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేయడానికి ఈ నెల 14 చివరి తేదీ అని తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ తదుపరి యూనిట్లు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుని ఆదాయ వనరులు సమకూర్చుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని అయి నప్పటికి ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐయితా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,పౌర సరఫరాల అధికారి శ్రీనాద్, పౌర సరఫరాల డిఎం రాములు, మండల ప్రత్యేక అధికారి, డిఆర్డీఓ నరేష్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, కాటారం డివిజన్ మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ 1 టాపర్ కన్నం హరిని అభినందించిన ఉపాధ్యాయులు..

**అక్షర వేదం/కరీంనగర్,ఏప్రిల్4:** గ్రూప్ వన్ ఫలితాలలో 55వ ర్యాంకు వరకు సాధించి డిప్యూటీ కలెక్టర్ గా సెలెక్ట్ అయిన కరీంనగర్ పట్టణం 17వ డివిజన్ విద్యానగర్ కు చెందిన ఉపాధ్యాయులుకన్నం రమేష్, జ్యోతి దంపతుల కూతురు కన్నం హరిని విద్యానగర్ కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు , పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు మానువాడ శంకర్, పి ఆర్ టి యు కరీంనగర్ పట్టణ అధ్యక్షులు దొమ్మాట కరుణాకర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు బొంగోని పరుశరాములు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిణి డిప్యూటీ కలెక్టర్ గా సెలెక్ట్ కావడం సంతోషంగా ఉందన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ



**అక్షర వేదం/గంగాధర, ఏప్రిల్ 4:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం ఈరోజు గంగాధర మండలం పత్తికుంటపల్లి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించినైనది. ఈ సందర్భంగా గర్భవతులకు బాలింతలకు తల్లులకు పిల్లలకు అందరికీ పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించనైనది. ఆకుకూరలు కూరగాయలు పప్పులు, పండ్లు, పాలు గుడ్లు మాంసం చికెన్ చేపలు అన్ని రకాల ఆహార పదార్థాలు తీసుకోవాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని చెప్పనైనది. ఈరోజు అంగన్వాడీ కేంద్రంలో CBE ఈవెంట్స్ నిర్వహించ నైనది . ఈ సందర్భంగా గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించ నైనది, ఈ కార్యక్రమంలో ICDS సూపర్వైజర్ రేణుక, అంగన్వాడి టీచర్ లక్ష్మి, ఆయా గౌతమి,ఆశా వర్కర్, తల్లులు మరియు పిల్లలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన గందె కల్పన...



**అక్షర వేదం/కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 4:** మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకురాలు గందె కల్పన నాయకత్వంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఆర్థిక స్తోమత అంతంత మాత్రంగానే ఉన్న బాధితులు అత్యవసర చికిత్సలకై సాయం కోసం సీఎంఆర్ఎఫ్ అభ్యర్థిస్తూ ఉంటారు, వారికి ఖరీదైన వైద్యం అవసరమయ్యే విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు సిఫారసు మేరకు మన ప్రభుత్వము సాయం అందిస్తుంది. అందులో భాగంగా ఈరోజు చెక్కులు పొందిన వారు ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి, అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట రాజ్ కుమార్, శ్రీవాణి పాల్గొన్నారు.

## తాత్కాలికంగా సమ్మె విరమించిన కార్మికులు...

**అక్షర వేదం/కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 4:** కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. హాస్పిటల్ సూపరింటెండెంట్ వీరారెడ్డి హామీ మేరకు సమ్మెను మంగళవారం వరకు వాయిదా వేస్తున్నట్లు హాస్పిటల్స్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్. అధ్యక్షుడు శేఖర్ తెలిపారు. మూడు రోజులలో వేతనాలు ఇస్తానని హామీ మేరకు సమ్మె విరమించినట్లు తెలిపారు, వేతనాలు చెల్లించకపోతే మళ్ళీ సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.

